# అచింత్యం

ఎర్రగా ఉన్న సాయంకాలం. ఊదువత్తుల కట్టకి కట్టిన ఎర్రరంగు కాగితంలోనించి చూసిన చిన్నతనపు రోజులు గుర్తు వచ్చాయి అహల్యకి, సాయంకాలం వంక చూస్తే. క్వాడ్రాంగిల్ లోకి ఓమారు మీద నుంచి తొంగి చూసేసరికి అవతల బ్లాకు లోంచి వడివడిగా నడిచివస్తున్న కరుణాకర్రావ్ కనిపించాడు. వరండా అంతా తిరిగితే ఆలస్యమౌతుందేమోనన్నట్టు కిందికి దిగి క్వాడ్రాంగిల్ దాటి లిఫ్ట్ దగ్గరికి వెళ్లాడు. అంత దూరంలో అతని మెడలో ఉన్న స్టెతస్కోపు అస్తమించడానికి పూనుకుంటున్న సూర్యుడి ఎర్రని కాంతిలో కౌస్తుభమణిలా లేదూ! ఎర్రని ఆకాశం మీదకి తల ఎత్తి చూసి తన ఆలోచనకి తనే చిన్నగా నవ్వుకుంది సిస్టర్ అహల్య. బ్లడ్ బాంక్ ఇన్వెన్టరీ ఓ చేత్తో పట్టుకుని ఫ్రిజ్ లోని స్టాక్ సరిచూస్తోంది. తెల్లని సీసాలూ, లోపల చిక్కని రక్తం, తన యూనిఫారం అన్నీ ఎర్రగానే కనబడుతున్నాయి సీరియల్ నంబరూ, గ్రూపూ, రీసస్ ఫాక్టర్ ఏజ్, క్వాంటిటీ ... వరుసగా బాటిల్స చెక్ చేస్తూ హైటైటర్ ఎగ్లూటినెన్స్ ఉన్నాయని చూపడం కోసం ఎర్రని లేబిల్స అతికించిన సీసాలను వెనక పేర్చుకుంటూ వెళుతూంది. ఒక రాక్ లో సగం సీసాలు చూసేసరికి ముందు గదిలో కరుణ గొంతు వినపడింది.

"ఈ కేస్ చాలా క్రిటికల్‌గా ఉంది. కనీసం నాలుగు బాటిల్స్ 'ఎ' గ్రూపు బ్లడ్ కావాలి. మీ కోసం టెలిఫోన్ చేశాను మూడు సార్లు ..."

"పక్కనున్న సర్జికల్ వార్డులోకి వెళ్లా ... ఎవరా పేషెంటు?"

"ఓ కాలేజీ కుర్రాడు."

"ఫాదర్?"

"అది మనకు అనవసరమేమో!"

"మీకు కావలసిన గ్రూప్ బ్లడ్ ఉన్నదే కొంచెం. నాలుగు బాటిల్స్ నేను స్పేర్ చెయ్యలేను."

"అంటే?"

"ముఖ్యమైన పేషెంట్ల కోసం ఉంచాలి. అందరికీ కావలసినంత ఇచ్చేయడానికి ముద్ర వేసేస్తే రాదుగా రక్తం!"

"ఇది చాలా డిజర్వింగ్ కేస్!"

"అన్నీ డిజర్వింగ్ కేసులే. అందులోనే తరతమభేధాలు ... ఆ పేషెంటు మీకు బంధువా మిత్రుడా?"

"రెండూ కాదు. మీరు కాస్త తొందరగా ఇప్పిస్తే అతణ్ణి ప్రమాద స్థితినుంచి రక్షించగలం. బ్లీడింగ్ రాత్రి నుంచీ ఉందేమో చాలా హెవీ లాస్ ఆఫ్ బ్లడ్."

"ముక్కూ మొహం తెలియని వాళ్లకి ఆస్పత్రి రక్తం ఇవ్వడం నా అనుభవంలో లేని పని ..."

"ఇతని మొహం ఆ తరువాత తెలిస్తే"

"ఎరైవ్డ్ ఎట్ ది హాస్పిటల్ టూ లేట్ ... మేం చెయ్యగలిగిన ప్రయత్నం చేశాం. చెయ్యిదాటి పోయింది అని చెబుతాం."

"సి.ఎమ్.ఒ. చేత రిక్విజిషన్ పెట్టిస్తే?"

"బాలెన్స్ లేదు. మేం ఇవ్వగలిగే సరికి మీ పేషెంటుకి రక్తం అవసరముండదు."

"ఐ యాం సారీ, డాక్టర్! మీరు బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ కాబట్టి మీ దగ్గరకు వచ్చాను. పోనీ ఖరీదు చెబితే ..."

"నార్మల్‌గా సిక్స్ హండ్రెడ్ ... మీరు శ్రమపడి వచ్చారు కాబట్టి అవుతుందా మీకు ..."

బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బల్ల మీద టెలిఫోన్ మోగింది.

"ఎస్, స్పీకింగ్ ... ఫర్ యూ." కామేశ్వరరావు కరుణకి ఫోన్ అందించేశాడు. → ౧౮ వర్ష 87లో

"సిస్టర్!" డ్యూటీ సిస్టర్‌ను వెంకటేశ్వర్రావు పిలిచాడు.

ఏడున్నరయ్యాక అహల్య ఇంటికి వెళ్లింది.

పడక కుర్చీలో కూర్చున్న కరుణ ఆమె లోపలికి వస్తుండగా ఏమీ అడగలేదు.

అహల్య మొహం కనుక్కొని రాగానే మహాలక్ష్మమ్మ అడిగింది.

కొడుకు ఎందుకలా ఉన్నాడని.

ఎలా చెప్పడమో తెలియలేదు అహల్యకి. "ఏమో, పిన్నీ ఒంట్లో నలతగా ఉందేమో? నేను వెళ్లి కనుక్కుంటాను!" అంటూ ముందు గదిలోకి వెళ్లింది.

"ఎలా ఉన్నాడు పేషెంటు?"

బాగానే ఉన్నాడు. బి. పి. నార్మల్. స్టడీగా ఉందని వెంకటేశ్వరావుగారు చెప్పమన్నారు. సిస్టర్ మిల్క్ ఇస్తే తాగాడట. ఇంతకీ ఎవరా అబ్బాయి?"

"నాలాంటి వాడే"

"నువ్వు రక్తదానం ఎందుకు చెయ్యవలసి వచ్చింది?"

"దైవ నిర్ణయం!"

కరుణ వివరాలు చెప్పే మూడ్‌లో లేడని అక్కడ నించి వచ్చేసిన అహల్య, మహాలక్ష్మమ్మతో – "అన్నయ్య మనసు బాగున్నట్టు లేదు. అసలు విషయం ఆ సమయం వస్తే అన్నయ్యే చెబుతాడు. ప్రస్తుతం మాటాడించకు." అనేసి ఇంట్లో పనులు చూసుకోవడం ప్రారంభించింది.

తొమ్మిదిన్నరయింది. కరుణ ఇంకా పడక కుర్చీలోనే పడుకున్నాడు.

అహల్యకి మరి ఉండబట్టక మళ్లీ వెళ్లింది.

"నేను చెప్పేటంత దానిని కాకపోయినా, వెంటనే నువ్వు బలం కోలుకోవడానికి ఒక ఇంజక్షన్ తీసుకుంటే మంచిదేమో!"

"నిజమే. నువ్వు ఇస్తే తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను." సొరుగులో ఇంజక్షన్ వయల్ తీసి ఇచ్చాడు కరుణ. అహల్య ఇంజక్షన్ సిరంజిలోకి లోడ్ చేసి ఇచ్చింది.

"నాకు నిజంగా ఇంజక్షన్ అవసరం వచ్చినపుడు నీచేతే చేయించుకుంటాను. నువ్వు ఇస్తే చీమ కుట్టినట్టయినా లేదు."

"నీ అభిమానం, నా అదృష్టం. అంతే. ఇక వెళ్లి నిద్రపో. నేను తాళాలు వేసుకుని వస్తాను."

మహాలక్ష్మమ్మ ఆరాట పడిపోతోంది. ఆమె బాధ చూస్తే తనకు తెలిసినంతమటుకు చెప్పకుండా ఉండలేక పోయింది అహల్య. మహాలక్ష్మమ్మ నిట్టూర్చి అంది. "నేను ఎన్ని సార్లు అడిగినా చెప్పలేదు. వాడి దిగులుకి కారణం ఇప్పుడు అర్థమయింది. రెండు రోజుల్లో వాడే సర్దుకుంటాడు. నువ్వెళ్లి పడుకో, అమ్మా, పగలల్లా పనిచేసి వచ్చావు."

"అదేమిటి, పిన్నీ, నేనన్నీ చూసుకుంటాను. నువ్వెళ్లు, నాకంటె చిన్నదానివి కాదుగా" అని మహాలక్ష్మమ్మని మేడ మీదకు పంపి కుర్చీలో కూర్చుని ఆలోచనలో పడింది. ఎంత ఆలోచించినా కరుణ ఆ అబ్బాయికి రక్తదానం ఎందుకుచెయ్యావలసి వచ్చిందో తెలియలేదు ప్రతి రోజూ అహల్య డ్యూటీకి వెళ్లేముందు, వస్తున్నప్పుడు ఆ అబ్బాయిని ఓసారి చూసి రావడం అలవాటయింది. వయసులో ఉన్నవాడేమో రోజు రోజుకూపుంజుకుంటూన్నాడు అబ్బాయి. చేతికీ, కాళ్లకీ ఉన్న బాండేజీలు ఇప్పేశారు. తల మీద గాయానికి కుట్లు ఇంకా ఉండడంవల్ల బాండేజీ ఉంది తలకి. ముఖం మీద చిన్నచిన్న ప్లాస్టరు ముక్కలు అంటించి ఉన్నాయి.

"గుడ్ మార్నింగ్ సిస్టర్!" బెడ్ మీద నించి వచ్చిన గొంతు విని ఆశ్చర్యపోయింది అహల్య.

"గుడ్ మార్నింగ్!"

"డాక్టర్ కరుణాకరరావుగారు ఎప్పుడు వస్తారు?"

"రోజూ ఆస్పత్రికి వస్తూనే ఉన్నారు."

"అలాగా! నేను చూస్తున్నానే ఆయన కోసం – గుర్తుపట్టక పోయనానంటారా?"

"కాదు. ఈవార్డు నుంచి ఆయన ట్రాన్స్‌ఫర్ అయిపోయారు..."

"ఓ ఎస్. వస్తున్నాను ..." పెట్టేశాడు కరుణ. "థాంక్స్ ఫర్ యువర్ హెల్ప్!" కరుణ చరచరా బయటకు నడిచి వెళ్ళిపోయాడు.

అయిదొందలు ఇస్తే పందికొక్కును పోషించడమే అవుతుంది. ఇవ్వకపోతే ప్రాణం కోలుకోబోతున్న యువకుడి నిండు ప్రాణం మరో గంటలో పోతుంది. పందికొక్కును పోషించడమా, నిండు ప్రాణాన్ని చేజేతులా ఆహుతి ఇవ్వడమా? ఎమర్జన్సీ వార్డు చేరుకునే లోపల? కరుణ ఓ నిశ్చయానికి వచ్చేశాడు.

బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ కామేశ్వర్రావు అలా సూపరింటెండెంటు గదిలోకి వెళ్లాడు, "నమస్కారం, గురూజీ!" అంటూ.

"రావోయ్, రా! కూచో!" సూపరింటెండెంటు కాగితాల మీద నుంచి వెనుక్కు వాలి కుర్చీలో చేరబడ్డాడు.

"ఏం చేస్తున్నారు?"

"ఇదిగో, లీవ్ లెటర్స్ సైన్ చేస్తున్నాను ... ఆస్పత్రికి వచ్చి సెలవు పెడుతుంటారు ప్రబుద్ధులు-ఇంత ఇన్ డిసిప్లిన్ నేను అసిస్టెంటుగా ఉండే రోజుల్లో లేదు. మరీ రోజు రోజుకీ యంగ్‌స్టర్స్ దిగజారిపోతున్నారు.

"ఎవరండీ అతను?"

"కాజువాలటీ కొత్తగా పోస్టింగ్ ఇచ్చాం, ఆ కరుణాకరరావు!"

"అరెరె, గంట క్రిందట నాదగ్గరకు వచ్చాడు. బాగానే ఉన్నాడే!"

"ఏమో అర్జెంటు పని అని, తక్షణం సెలవు తీసుకుంటున్నానని రాశాడు ఏం — పని మీద వచ్చావా?"

"పెద్ద పనేముంది లెండి? రెండు రోజుల నుంచి మీకు అందచేద్దామనే అనుకుంటున్నాను. ఇదిగో వన్ టీ."

"థాంక్యూ!"

కామేశ్వరరావు నమ్మిన బంటవడం మూలాన 'టీ' అంటే తౌజండూ లెక్కపెట్టుకోకుండా, కనీసం కవరు విప్పి చూడకుండా కోటు

→ 88 తర్వాత 93 లో

జేబులో పెట్టుకున్న సూపరింటెండెంటుగారికి ఆస్పత్రి యంత్రాంగాన్ని మరమ్మత్తు చెయ్యాలనే దీక్ష అకస్మాత్తుగా పుట్టుకొచ్చింది. ఓ మారు రౌండ్స్‌కి వెళ్లి, సాయంకాలం సర్‌ప్రైజ్ విజిట్ చెయ్యాలనిపించి బయలుదేరాడు.

బాటిల్స్ చెక్ చేయడం పూర్తిచేసి, కామేశ్వరావు ఎలాగూ మరో గంట వరకూ రాడని తెలిసి, పక్క సిస్టర్‌తో అలా వెళ్లి వస్తానని చెప్పి మెట్లు దిగింది, అహల్య.

కాజువాలిటీ వార్డులో కరుణ కోసం ఆమె కళ్లు వెదుకుతున్నాయి. వార్డులో కరుణ కొలీగ్ వెంకటేశ్వరావు డైరెక్ట్ ట్రాన్స్‌ఫ్యూజన్ అటెండ్ అవుతున్నాడు. దగ్గరిగా వచ్చిన అహల్య తన కళ్లను తనే నమ్మలేక పోయింది.

కళ్లు మూసుకుని బెడ్ మీద పడుకున్న కరుణ ముఖం మీద చిరుచెమట పడుతూంది.

"వేర్ ఈజ్ ది సి.ఎమ్.ఒ.?" అంటూ సూపరింటెండెంటుగారు వచ్చేశారు.

"ఏదో పని మీద వెళుతున్నానని చెప్పి వెళ్లారు సార్!"అన్నాడు వెంకటేశ్వరావు

"వాట్ ఎబౌట్ దిస్ కరుణాకరరావు? వ్యక్తిగతంగా ఓ సారి కొకసారి చెక్ చేస్తూ ఉండక పోతే మనవాళ్లు సరిగ్గా పనిచెయ్యరు. ఎందుకట అర్జంటుగా సెలవు పెట్టాడు?"

"ఇదిగో, సార్!" బెడ్ వంక చూపించాడు వెంకటేశ్వరరావు నమ్రతతో.

సూపరింటెండెంటు ఓ క్షణం తెల్లబోయినా, వెంటనే తమాయించుకుని, గొంతు సవరించుకుని— "ఐ ఎడ్మైర్ యువర్ డివోషన్!" అని, 'ఐ విల్ రైట్ దిస్. ఇన్ ది కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్'అంటూ వెను దిరిగి పోయారు.

"అహల్యా, నువ్వు రాత్రి వచ్చేటప్పుడు మరొకసారి ఈ అబ్బాయి స్థితి చూసిరా! నేను మరో పావు గంటలో ఇంటికి వెళ్లిపోతాను!"

అహల్య అయోమయస్థితిలో పడింది. తను రక్తదానం చేసి బతికించిన వ్యక్తి కనీసం మళ్లీ చూడడానికి కూడ రాకపోవడం, వార్డు నుంచి ట్రాన్స్‌ఫర్ కావడం వింతగా కనిపించాయి.

"వెంకటేశ్వరరావుగారు నాకు అంతా చెప్పారు. నన్ను బ్రతికించి నందుకు కృతజ్ఞుణ్ణి అని కరుణాకరరావుగారికి చెప్పండి. వీలయిన వెంటనే ఆయన దర్శనం చేసుకుంటాను."

"తప్పకుండా! మీ పేరు?"

"ప్రేమకుమార్ ... దయచేసి వివరాలు అడగకండి. నేనే అవకాశం చూసుకుని చెబుతాను. ఆయన చెల్లెలిగా మీరూ నాకు ఆప్తులే."

"ఇవన్నీ మీకెలా తెలిశాయి?"

"వెంకటేశ్వరరావుగారు చెప్పారు. నాలాంటి వాణ్ణి చూస్తే అందరికీ జాలే."

మరి రెండు రోజుల తరువాత రాత్రి ఎనిమిదయ్యాక కరుణ ఇంటి కాలింగ్ బెల్ మోగింది. అంతా మేడ మీద ఉన్నారు. అహల్య కిందకి దిగి తలుపు తీసింది.

"నమస్కారం నన్ను ఈరోజు డిస్చార్జి చేసారు. కరుణాకరరావు గారిని చూద్దామని వచ్చాను."

"కూర్చోండి. వెళ్లి చెబుతాను!"

మరొక్క నిమిషంలో అహల్య కిందికి వచ్చింది. ఆమె ముఖం చూసి లేచి నుంచున్నాడు ప్రేమకుమార్.

"అన్నయ్య మిమ్మల్ని చూడవలసిన అవసరం లేదన్నాడు. ఐ యాం సారీ!."

"నాకు ఆయనను చూడవలసిన అవసరం ఉందని చెప్పండి. మళ్లీ ప్రయత్నం చేస్తాను." వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోయాడు. కుమార్.

మరునటి రోజు డ్యూటీ నించి వచ్చిన అహల్య కరుణ డిస్పెన్సరీలో పని చూసుకుంటూంది.

"నమస్కారం, కరుణాకరరావుగారూ. నేను మిమ్మల్ని చూడాలని వచ్చాను. మీతో చెప్పవలసినది చాలా ఉంది."

"నేను చెయ్యగలిగిన దేమైనా ఉంటే చెప్పండి."

"మానవత్వంతో రక్తదానం చేశారు. ప్రాణం పోశారు మళ్లీ."

"అది నా కర్తవ్యం."

"మీ సానుభూతి పొందాలని ఆశ."

"... ..."

"నేను చావలేని వాణ్ణి డాక్టర్. చావడానికి ధైర్యం కావాలి. నేను పిరికివాణ్ణి."

"చావడానికి కావలసిన ధైర్యం అందరికీ ఉండదని తెలుసు ... నీ కేమైనా డబ్బు కావలిస్తే ...?"

"నా జేబులో డబ్బు సిస్టర్ నాచేతి కిచ్చింది నాలుగు రోజుల కిందటే."

"ఆత్మహత్యా ప్రయత్నం వెనకాల చరిత్ర చెప్పడమే నీఉద్దేశ్య మయితే ..." కరుణ కుర్చీలో వెనక్కి చేరబడ్డాడు

"నా మనస్సు గ్రహించారు, చాలా అదృష్టవంతుణ్ణి ... నేను కలిగిన కుటుంబంలో నే పుట్టాను. మా అమ్మా, నాన్నగారూ నా మాట ఎన్నడూ కాదన లేదు. వారి మాటకు నేనెదురు చెప్పే అవసరమూ రా లేదు. నేను మంచివాణ్ణి. బుద్ధిమంతుణ్ణి. కాని, పిరికివాణ్ణి కూడా. పిరికి వాడికి ప్రాణదానం చేశారు మీరు. అందుకే నాకు విచారం."

కరుణ కళ్లు మూసుకోవడం చూసి ఓ క్షణం ఆగాడు కుమార్. అహల్య లోపల బీరువాలో సర్జకల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌ను తుడిచి పేరుస్తోంది.

"నేను పెద్ద డాక్టరు నవాలని అమ్మ ఆశయం. ఒకడినే బిడ్డనవడం నాదురదృష్టమేమో! తల్లిదండ్రుల ఆశ తీర్చలేని నేను బ్రతికి ఏం లాభం?"

"చనిపోవడం వల్ల వాళ్లు ఆశ తీర్చగలనని నమ్మకం ఉందా?"

"అందుకని నేను బ్రతకలేదు. నేను చావలేక పోయాను. ప్రాణం మీద తీపి అలా ఉంటుందని నాకూ అంతవరకూ తెలియదు. క్లాసు తెచ్చుకోలేని వాణ్ణి చావడం సులువనుకున్నాను. నా కోసం వెదక వద్దని ఉత్తరం వ్రాస్తానని, వారంలో వచ్చేస్తున్నాననీ రాసి రైలెక్కేశాను. నాశవం వాళ్లు చూడకూడదని నా ఆశయం. అనకాపల్లిలో రైలెక్కా. ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ తొందరగా పరిగెడుతోంది. అందులో నించి ఆకాశం చూసుకుని నీళ్లలోకి గెంతాలని బయలుదేరాను. మనసూ వేగంగా పరిగెడుతోంది. ధైర్యం చెయ్యబోయాను. అంతే! వెనక నుంచి మనిషి లాగేశాడు! 'రక్షించారు చచ్చేవాణ్ణి' అనేశాను. అయినా, నన్ను అతను ఓ కంట కనిపెడుతూనే ఉన్నాడు. వాళ్తేరు స్టేషనులో దిగిపోయారు. రైలు కదిలింది. నేను క్రిందకు పడబోతుండగా ఓత్రుటిలో మనసు మారిపోయింది. చావలంటే భయం వేసింది. కాని, కాలు జారి పోయింది. అప్పుడే వేగం పుంజుకుంది రైలు. ఆస్పత్రిలో నాకు తెలివి వచ్చింది."

"ఆ మరుక్షణంలో ఎందుకు వెనకంజ వేశానో తెలుసా?"

"అదే మానవుడి అవగాహనాశక్తికి అతీతమైనదని మీరు చెప్తారు."

"కాదు. నేనూ నీతోనే ఏకీభవిస్తాను. వెనక్కు తిప్పింది నీమనసు కంటె ముఖ్యమయినది నీ పిరికితనం. ఒకసారి ప్రయత్నం చేసి, విఫలుడైన వాడు మళ్లీ ఎప్పుడూ ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యడు పదేళ్ల తరువాత నువ్వు డాక్టరు వవుతావనే నా నమ్మకం. ప్రాణంతో సాధించ డానికి అసంభవం కాదు, మెడిసన్ సీటు తెచ్చుకోవడం. ఇప్పుడు నీ ఎదురుగా ఉన్న డాక్టరు ఓ రోజు నీలా ప్రాణం తీసుకోవడానికి ప్రయత్నం

చేసినవాడే! కాని, ప్రాణం తీసుకోవడం కంటె కష్టమైన పనేదీ లేదు. పట్టుదలతో దేనినైనా సాధించ వచ్చేమోనని నా ఉద్దేశ్యం కాని, మనుషులంతా ఒకలా ఉండరు. ఒకవంక ఆశయాలు మనిషిని ఉద్వేగ పరుస్తుంటే, మరోవంక ధనదాహం, నీచత్వం మనిషిని వింత లోతులకు ఈడ్చేస్తూ ఉంటాయి. ఆస్పత్రిలో పనిచేస్తూ..."

"అవును, నేను రాసిన ఉత్తరం ఈపాటికి డి.ఎమ్.ఎస్.కి చేరే ఉంటుంది. సూపరింటెండెంటుకు ట్రాన్స్‌ఫర్, కామేశ్వరరావుకు సస్పెన్షన్."

"క్షణంలో ఆవేశం అధఃపాతాళానికీ, ఆదర్శం మహోన్నత శిఖరాలకీ తీసుకువెళ్లే వయస్సులో ఉన్నావు. ప్రపంచంలో మంచీ, చెడూ రెండే ఉన్నాయను కుంటున్నావు. అది నీ వయసు తప్పు. మంచీ, చెడూ కాక కొంత అది, కొంత ఇది వింత వింత మిశ్రమాలుంటాయి, మనిషి చేసే పనుల వెనకాల ఉద్దేశాల్లో. నువ్వనుకున్నంత తొందరగా, తేలికగా చెడు శిక్షింపబడదు. మంచికి బహుమానమూ దొరకదు. అసలు నువ్వు రాశానన్న ఉత్తరం దాని గమ్యం చేరదు. చేరినా దాని పరమావధికి అది ఎన్నడూ చేరుకోలేదు. మధ్యలో ఏపూజారి చేతుల్లోనో నలిగి చిరిగిపోతుంది; అతనే చింపెయ్యకపోతే. ఇక నువ్వే ఇంతకీ రాశాననుకుంటున్న ఉత్తరం అసలు పోస్టు చేశావన్న జ్ఞాపకం ఉందా?"

అసలు పాలిపోయిన ముఖంతో ఉన్న ప్రేమకుమార్ మొహం బాగా తెల్లగా అయిపోయింది.

"కొంపదీసి నాజేబులోనే ఉండిపోలేదుకదా! నా జేబులో ఉన్నవన్నీ దాచి ఇచ్చేసిందే! మరి ఉత్తరం ఇయ్యలేదేం?"

"స్పృహలేని స్థితిలో ఉన్న నిన్ను నేను చూశాను. రిక్షా అబ్బాయి నిన్ను ఆస్పత్రికి తెచ్చి ఎడ్మిట్ చేశాడు. సిస్టర్ నీబట్టలు మార్చిన తరువాత జేబులో వస్తువులన్నీ లిస్టు రాసింది. ఈ ఉత్తరం నేను తీసిఅడ్రెసు చూశాను. నా ఉత్తరంతో జతచేసి వెంటనే మీ నాన్న గారికి కంగారు పడవద్దనీ, నువ్వు నాదగ్గర క్షేమంగా ఉన్నావనీ రాశాను.

నీబాధ నేను అర్థం చేసుకోగలను. ఇంకొకరి బాధలో నీగతం కనబడి నిన్ను వేధిస్తూ ఉంటే, ఆవ్యధని అనుభవించడం కష్టం. చిన్నవాడివి కాబట్టి మంచీ, చెడూ రెండే రెండు ప్రపంచంలో ఉంటాయనీ నమ్మే స్థితిలో ఉన్నావు. కాబట్టి నీకిది చెబుతున్నాను. మీనాన్నగారు నాకు ప్రాణదానం చేశారని నీకు చెప్పకుండా ఉండాలను కున్నాను ... కాని, మనకు కావాలనుకున్నంత ధైర్యం మనికి ఎప్పుడూ ఉండదు."

"మీరంటున్నది నాకు బోధపడడం లేదు. మా నాన్నగారిని మీకెలా తెలుసు?."

"పేరంటే ఉత్తరం మీద చూసానే నేస్తావు. మీ నాన్నగారు బాగా తెలుసు. నిదర్శనం ... చూడు – మీ నాన్నగారు ఎర్రగా, పొడుగ్గా, సన్నగా ఉంటారు కదూ... అనకాపల్లిలో ఇంగ్లీషు లెక్చరర్ కదూ ... నేను పియూసీ పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకోలేక పోయాను. అప్పటికి మానాన్నగారు అనకాపల్లిలో సివిల్ సర్జన్ గా ఉండే వారు."

"అహల్యా, అమ్మని పిలువ్!"

అహల్య వెళ్ళి పిలవగానే మహాలక్ష్మమ్మ కన్సల్టింగ్ రూమ్ లోనికి వచ్చింది.

కలలోనుంచి మేల్కొన్నట్లుంది ప్రేమకుమార్ కి.

"అమ్మా ఈ అబ్బాయి ఎవరో పోల్చుకోగలవా?"

తేరిపారచూసిన మహాలక్ష్మమ్మ గుర్తుపట్టలేక పోయింది.

'అనకాపల్లి' అని కరుణ అనగానే'(శ్రీ)రామమూర్తిగారి అబ్బాయి కదూ!' అంది.

"మెడిసన్ చదవాలని అప్లికేషన్ తీసుకెళ్ళడానికి వచ్చాడట!"

"సంతోషం బాబూ! మీనాన్నగారు, అమ్మగారు మాకు ఆత్మ బంధువులు. లే, బాబూ, కాళ్లు కడుక్కో!"

"క్షమించండి ఇంకోసారి వచ్చి తప్పకుండా ఉంటాను. తొమ్మి దింటికి ఆఖరి బస్సు. ఈ రోజు వెళ్ళిపోవాలి."

లోపలనించి వంట మనిషి పిలుపుతో మహాలక్ష్మమ్మ, 'ఇంకోసారి వచ్చినప్పుడు తప్పకుండా రా, బాబూ' అని వెళ్ళిపోయింది.

"చూడు కుమార్! నీమనసులోని బాధను అర్థం చేసుకోగలను. నీఎడ్వెంచర్ గురించి మీనాన్నగారికి రాయలేదు. నా దగ్గరే ఉన్నావని రాశాను. కాని, నిన్ను ఆస్పత్రిలో ఒంటరిగా వదిలే ధైర్యం లేక సదా నిన్ను కాపలా కాయించాను. ... అబద్ధాలు చెప్పే పిరికితనమూ, నిజం చెప్పడానికి న్యూనతా ఈ రెండూ నీకు అవసరం లేదు. కాని, ఇంటికి వెళ్ళిన తరువాత కష్టపడి చదివి మళ్లీ పరీక్షకు కూచుంటానని మాట ఇయ్యి. నేను మీనాన్నగారి ఋణం తీర్చుకున్నానన్న తృప్తి నాకు దొరికితే చాలు."

"థాంక్స్, డాక్టర్. మీకు నేను మాట ఇస్తున్నాను. నేను పిరికి పనులు ఇంక చెయ్యను - సరా?"

రాత్రి పదిన్నరయ్యాక తెల్లువిని తలుపుతీసి కొడుకును చూసి ఆశ్చర్యపోయారు శ్రీరామమూర్తిగారు.

"నాన్నగారూ, మీకు డాక్టర్ కరుణాకరరావుగారు తెలుసా?"

"అవును సంజీవరావుగారి అబ్బాయి. ఇప్పుడు విశాఖలో ఉంటు న్నాడు."

"అతను ఆత్మహత్య చేసుకోవాలనుకుని ప్రయత్నం చేశారట. నిజమేనా?"

"ఛ, ఛ అదేం మాట! బుద్ధిమంతుడు."

"మనకి కావాలనుకున్న ధైర్యం మనకుండదు!" కరుణ అన్న మాటలు ప్రేమకుమార్ చెవిలో గింగురు మన్నాయి.

"తన మీద పూర్తి నమ్మకం కుదుర్చుకునే ధైర్యం లేకనే, తను మళ్లీ ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యకుండా వెంటనే తను ఇంటికి వచ్చేసినట్లు కథ అల్లి తనను వెంటనే పంపాడు."

"కరుణ చాలా అందంగా అబద్ధం ఆడాడన్నమాట!"

కొడుకు నీరసంగా ఉన్న విషయం కనిపెట్టేసిన తల్లికి, వెలుతురులో నిజం చెప్పకుండా ఉండలేకపోయాడు ప్రేమకుమార్. జరిగిన విషయం చెప్పి కరుణ ఆత్మహత్యా ప్రయత్నం గురించి నిజం చెప్పమని అడిగాడు. తల్లి ఓ క్షణం ఆలోచించి చెప్పింది.

"అవును బాబూ, నిజమే. మీనాన్నగారు మాత్రం ఆ కుర్రాడి మీద ఈగ వాలనిచ్చే వారుకాదు. ఈ నాటికి కూడా అంతే. అతణ్ణి ఏమైనా అంటే వెనకేసుకొస్తారు. వాళ్లందరికీ మీనాన్నగారంటే చాలా గౌరవం, భక్తి!"

కరుణ మనసులోని లాలిత్యం తెలియనిది కాకపోయినా, అతని మనసును మరింతలోతుగా అవగాహన చేసుకోగలిగింది ప్రేమకుమార్ తల్లి.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 13-10-76 లో
ప్రచురితమైనది.